**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 321 | శుక్రవారం 27-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## గిగ్ వర్కర్ల కోసం త్వరలో చట్టం: వివేక్

**హైదరాబాద్, జూన్ 27:**
గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం త్వరలో ఓ చట్టాన్ని తీసుకువస్తామని రాష్ట్ర గనులు, కార్మిక, ఉపాధి కల్పన శాఖల మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. గిగ్ వర్కర్ల నమోదు, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రత్యేకంగా ఓ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్ బిజినెస్ సంస్థల ప్రతినిధులు, గిగ్ వర్కర్లతో మంత్రి వివేక్ సమావేశమయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు నాలుగన్నర లక్షల మంది జొమాటో, స్విగ్గీ, బ్లింకిట్ వంటి ఆన్‌లైన్ బిజినెస్ సంస్థల్లో గిగ్ వర్కర్లుగా పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని గిగ్ వర్కర్ల కోసం ఓ చట్టాన్ని తీసుకువస్తున్నామని, ఇందుకు సంబంధించి ముసాయిదా ఇప్పటికే సిద్ధమైందని చెప్పారు. కనీస వేతన అంశంతోపాటు మరికొన్ని డిమాండ్లను శుక్రవారం నాటి భేటీలో గిగ్ వర్కర్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చారని తెలిపారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని దేశానికే ఆదర్శంగా నిలిచేలా గిగ్‌వర్కర్ల కోసం చట్టాన్ని తీసుకువస్తానమి వివేక్ వివరించారు. త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ చట్టం ముసాయిదాను మంత్రిమండలి ముందు ఉంచుతామని తెలిపారు.

## రేపు రాష్ట్ర పర్యటనకు రానున్న అమిత్ షా



**హైదరాబాద్, జూన్ 27:**
కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్ర పర్యటనకు రానున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 1.45 గంటలకు నిజామాబాద్ చేరుకుంటారు. అక్కడ జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. దివంగత నేత డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం, పాలిటెక్నిక్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొంటారు. తిరిగి హైదరాబాద్ చేరుకుని ఢిల్లీ వెళతారు.

## పథకాల పేరు మార్పు సిగ్గుచేటు: బండి సంజయ్



**హైదరాబాద్, జూన్ 27:**
హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేర్లను మారుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. 'అన్నపూర్ణ' పేరిట అందిస్తున్న రూ.5భోజనం పథకానికి ఇందిరాగాంధీ పేరు పెట్టడం సిగ్గుచేటని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. మార్పు తీసుకొస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఆయా కార్యక్రమాల పేర్లలో మాత్రమే మార్పు తీసుకువచ్చిం దని విమర్శించారు. కాగా, యూరియా బస్తాకు రూ.25చొప్పున రవాణా ఖర్చును రైతులపై వేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని బీజేపీ అధికార ప్రతినిధి రాణిరుద్రమ డిమాండ్ చేశారు.

# ఏడాదిన్నర కాలంలో లక్ష కోట్లు ఖర్చుపెట్టాం

- సంక్షేమంలో రాజీ లేదు: మంత్రులు
- హుస్నాబాద్‌కు పొన్నం, తుమ్మల, కోమటిరెడ్డి, దామోదర..
- నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పరిశీలన

**సిద్దిపేట, జూన్ 27:** గత ప్రభుత్వ విధ్వంసాలతో ఏడాదిన్నరగా ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా.. సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా పని చేస్తున్నామని మంత్రులు అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని వారు పునరుద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నర్మెటలో 300 కోట్లతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని ఆగస్టులో సీఎం చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని ప్రకటించారు. మరో మంత్రి దామోదర మాట్లాడుతూ 'సీసాలు, పైసల కోసం ఓట్లు అమ్ముకోవద్దని, మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని' తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ కోసం సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీనే త్యాగం చేశారని, అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కనీసం వార్డుమెంబర్ కూడా లేడని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తనను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచడానికి కృషి చేస్తున్నానని తెలిపారు.

మిగతా 5లో...



# లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

- కోల్‌కతాలో దారుణం
- కాలేజీలోని సెక్యూరిటీ గార్డ్ గదిలోనే కిరాతకం ం
- ఓ విద్యార్థి ఘాతుకం.. మరో ఇద్దరి సహకారం
- వారిలో ఒకడు పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు
- బాధితురాలి తలపై హాకీ స్టిక్‌తో కొట్టి దారుణం
- ముగ్గురు నిందితుల అరెస్టు
- పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం

5



# మంజీరా బ్యారేజీకి పగుళ్లు లేవు

- ముప్పు లేదు.. సేఫ్ జోన్‌లోనే ప్రాజెక్టు - ఆఫ్రాన్ కొట్టుకుపోవడం నిజమే
- రిపేర్లకు రూ.3.50 కోట్లు కేటాయించాం
- జూరాల గేట్ల రోప్‌లకు మరమ్మతులు చేయిస్తున్నాం: రాహుల్ బొజ్జా

**సంగారెడ్డి రూరల్, జూన్ 27:**
హైదరాబాద్ జంట నగరాలతో పాటు పరిసర గ్రామాలకు తాగునీటిని అందించే మంజీరా బ్యారేజీకి ఎలాంటి ముప్పు లేదని నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు. మంజీరా బ్యారేజీకి ఎలాంటి పగుళ్లు లేవని, ప్రాజెక్టు సేఫ్ జోన్‌లో ఉందని తెలిపారు. సంగారెడ్డి మండలం కల్పగూర్ సమీపంలోని మంజీరా బ్యారేజీని శుక్రవారం ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. జంట నగరాలకు తాగునీరందించే మంజీరా డ్యామ్‌కు ఎలాంటి ముప్పు లేదని చెప్పారు. అక్కడక్కడ చిన్నచిన్న మొక్కలు మొలిచాయని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఏటా చేసే తనిఖీల్లో భాగంగానే రాష్ట్ర ఆనకట్టల భద్రత సంస్థ(ఎస్డీఎసఏ) మంజీరా డ్యామ్‌ను పరిశీలించిందని చెప్పారు. మంజీరా బ్యారేజీకి పగుళ్లు వచ్చాయనేది అవాస్తవమని పేర్కొన్నారు. ఆఫ్రాన్ కొట్టుకుపోయిన మాట వాస్తవమేనని, దానికి మరమ్మతులు చేయిస్తామని, ఇందుకోసం రూ.3.5 కోట్లు కేటాయించామని తెలిపారు. మంజీరా బ్యారేజీ పనుల కోసం ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేస్తున్నామన్నారు. ఇక, జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్‌లు



విఫలమయ్యాయని, అక్కడ మరమ్మతులు చేస్తున్నారని పేర్కొన్నారు. మంజీరా కట్ట మరమ్మతులను వెంటనే చేయిస్తామని, సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు ప్రస్తుతం ప్రాధాన్యంలో లేదని తెలిపారు. ఈ పర్యటనలో రాహుల్ బొజ్జ వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ జయరామ్ నాయక్, నీటిపారుదల శాఖ అధికారులు ఉన్నారు.

# ముగ్గురు పిల్లల్ని కనండి: మస్క్




**న్యూఢిల్లీ, జూన్ 27:** జననాల రేటు తగ్గుదల మానవజాతికే ముప్పు అని ఎలాన్ మస్క్ హెచ్చరించారు. ఒకే సంతానంతో సరిపెట్టుకునే వారు లేదా అస్సలు పిల్లలు వద్దనుకునేవారితో వచ్చే లోటును భర్తీని చేయడానికి పిల్లల్ని కనగలిగేవారు ముగ్గురు పిల్లల్ని కనాలని, లేదంటే జనాభా పతనమవుతుంది అని ఆయన చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేస్తూ పారిశ్రామికవేత్త మారియో నాఫాల్ షేర్ చేసిన పోస్టును కూడా దానికి జత చేశారు. ఫార్చ్యూన్ నివేదికలోని వివరాలతో నాఫాల్ ఆ పోస్టు చేశారు. సుస్థిర జనాభా స్థాయిని కొనసాగించడానికి ప్రతి మహిళ సగటున 2.7 మంది పిల్లలకు జన్మనివ్వాలని ఆ నివేదిక స్పష్టం చేసింది. ప్రస్తుతం అమెరికాలో ఆ సగటు 1.66గా ఉందని, చాలాధనిక దేశాల్లో పరిస్థితి ఇంతకన్నా ఘోరంగా ఉందని తెలిపింది.

## ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 వేల భృతి ఏది?

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఊసే లేదేం?
- ఏడాదిన్నరలో 142 మంది ఆత్మహత్య
- ఇవన్నీ ప్రభుత్వ హత్యలే :హరీశ్

5



# కదిలిన జగన్నాథుడి రథచక్రాలు



**పూరీ, జూన్ 27:** ఒడిశాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీలో జగన్నాథ రథయాత్ర శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించడానికి దేశ, విదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీ రహదారులపై స్వామివారు, ఆయన తోబుట్టువులైన బలభద్రుడు, సుభద్ర అధిష్ఠించిన రథాలను లాగడానికి వేలాది మంది భక్తులు బారులుతీరారు. వీరిలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, సీఎం మోహన్ చరణ్ మాఝీతో పాటు పలువురు ప్రముఖులు ఉన్నారు. అంతకుముందు ప్రధాన ఆలయం నుంచి దేవతామూర్తులను రథాల వద్దకు తీసుకొచ్చే పహండీ వేడుకలో భాగంగా తొలుత బలభద్రుడిని తాళధ్వజ రథంపైకి, సుభద్రను దర్పదలన్ రథంపైకి చేర్చారు. చివరగా భక్తుల జయజయ ధ్వానాల మధ్య జగన్నాథుడు తన నందిఘోష రథం వద్దకు చేరుకున్నారు. రథాలను అధిష్ఠించిన దేవతామూర్తులను పూరీ శంకరాచార్య నిశ్చలానంద సరస్వతి(81) దర్శించుకున్నారు. కొద్దిమంది శిష్యులతో కలసి వీల్‌చైర్‌లో వచ్చిన ఆయన స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూరీ రాజు గజపతి దివ్యసింగ్ దేవ్ 'చెరా పహరా' క్రతువును పూర్తి చేశారు. దీనిలో భాగంగా మూడు రథాల లోపల, అవి ప్రయాణించే మార్గాన్ని ఆయన బంగారు చీపురుతో ఊడుస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత రథాలకు వివిధ రంగుల చెక్క గుర్రాలను అమర్చారు. అనంతరం సాయంత్రం 4.08 గంటలకు

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలి

### హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్



**కేసముద్రం ,జూన్ 27:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ ఏఈ బొమ్మగాని అభినయ్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెనుగొండ గ్రామంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు వచ్చినటువంటి వారు మాత్రమే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, ప్లానింగ్ ముగ్గు పోసిన అనంతరం గ్రామంలోని కార్యదర్శి ద్వారా ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400పీట్ల నుండి 600 ఫీట్ల లోపు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని, ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు ఉచిత ఇసుక కూపన్లు మంజూరు చేయబడతాయని, ఎటువంటి రుసుములు లేకుండా పూర్తిగా ఉచితంగా 8 ట్రాక్టర్లు అందజేయడం జరుగుతుందన్నారు. 150 బస్తాల సిమెంటు, 8 క్వింటాల స్టీల్ (సలాక), 20 ఎంఎం కంకర నాలుగు ట్రాక్టర్లు, 40 ఎంఎం కంకర రెండు ట్రాక్టర్లు, బేసుమెంటు రాయి మూడు ట్రాక్టర్లు , సిమెంట్ ఇటుకలు 2,150 లతో నిర్మాణం చేయాలని తప్పనిసరిగా గృహ నిర్మాణంలో టాయిలెట్ నిర్మాణం చేపట్టాలని, మేస్త్రీలు గోడ కొలతల ప్రకారం చదరపు అడుగుకి 300 చొప్పున మాత్రమే తీసుకోవాలని,ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.

# విద్యార్థులందరికీ సరస్వతి అనుగ్రహం కలగాలి

**బిబిసరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉపసభాపతి,**

**బిబిఉన్నతి చదువులు చదివి జీవితంలో స్థిరపడాలి - బిబిపేద విద్యార్థులను ఆదుకోవాలి,**

**డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్ర నాయక్,**







**తొవ్వ న్యూస్ ప్రతినిధి కురవి జూన్ 27,**

మహబూబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు సి పాఠశాల విద్యార్థులందరికీ సరస్వతి అనుగ్రహం కలగాలని డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం సిరోలు మండలంలోని కొత్తూరు సి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మాత జ్ఞాన సరస్వతి విగ్రహం నెలకొల్పడం చాలా ఆనందదా యకమని ఆయన అన్నారు. విగ్రహ దాత దయ్యాల నాగేశ్వర గౌడ్ ను ఆయన అభినం దించారు. సరస్వతి అంటే చదువుల తల్లి ఆ తల్లి అనుగ్రహం ఈ విద్యార్థుల ందరిపై ఉండా లని వారికి మాత ఆశీస్సులు కలగాలని ఆయన అన్నారు. విదా ర్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు విద్య నేర్పిన గురువులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. దాతలు సెలబ్రిటీలకు సన్మానాలు చేసే బదులు వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు ఇతరత్రా విద్యకు సంబంధించిన సామాగ్రిని బహూకరిం చాలని ఆయన సూచించారు. నేను అయితే సన్మానాలకు దూరంగా ఉంటా నాకు అలాంటివి చేయవద్దు విద్యార్థులకు ఉపయోగపడేటివి ఇస్తే సంతోషిస్తా అని అన్నారు. జిల్లా సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి అయ్యగారిపల్లిలోని పాఠశాల విద్యార్థులకు 9000 రూపాయల విలువగల పుస్తకాలను పెన్నులను బహుకరించినట్లు పేపర్లో వస్తే చూశానని ఆయన అన్నారు. ఇలాంటివి చేస్తే చాలా సంతోషదా యకంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి. కురవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం. కాలం రవీందర్ రెడ్డి. బండి శ్రీనివాస్. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్. కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ యాకుపాషా. లచ్చిరాం నాయక్. దాత దయ్యాల నాగేశ్వర్. మలిశెట్టి సత్యనా రాయణ. వీరిశెట్టి ఉపేందర్. ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం

# స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్,227:**
ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో అధునాతనమైన అంగులతో విశాలవంతమైన వాతావరణంలో 30 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో నిర్మించబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థల సేకరణ నేడు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.నర్సంపేట నియోజకవర్గానికి రూ..200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది, ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి ప్రాధానంగా నిలిచింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం విద్యారంగ అభివృ ద్ధిలో ఇది కీలక మైలురాయని, మన నియోజకవర్గ పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశం పొందారన్నారు, ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మన నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు, ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి నర్సంపేట నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు, ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు సైతం నాణ్య మైన విద్యను సుల భంగా పొందగలగడం విశేషమని, ఇది మన నియోజకవర్గ భవిష్యత్ తరాల విద్యాభి వృద్ధికి బలమైన పునాది కానుందని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యా కమిటీ చైర్మన్ మృతి తీరని లోటు

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల**

**బియ్యాన్ని అదించిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య.**

**తొవ్వ , ప్రతినిధి, చెన్నారావుపేట, జూన్ 27:**
చెన్నారావుపేట మండలం ఉమ్మడి ఎల్లాయిగూడెం గ్రామం లో విద్యా కమిటీ చైర్మన్ పానుగంటి కుమారస్వామి అనారోగ్యం తో మరణించగా ఈ మేరకు బాధిత కుంటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మనోధైర్యం ఇచ్చి పరామర్శించిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య బాధిత కుటుంబానికి సహాయంగా ఈ రోజు దశ దిన కర్మకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అంది ంచారు..ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ సభ్యుడు మం చాల సారయ్య మాజీ విద్యా కమిటి చైర్మన్ మగ్గిడి సాంబయ్య పానుగంటి ప్రభాకర్ పుటికల రాకేష్ అరుకాల భరత్ రూపిక సుమన్ రూపిక ప్రిన్స్ బాబు తదితరులు పాల్గొన్నారు..



# విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి



**తొవ్వ,కేసముద్రం,జూన్ 27**
:విద్యుదాఘాతంలో ఎద్దు మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలం మర్రితండా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. మర్రితండ గ్రామానికి చెందిన బాధిత రైతు భూక్యా లక్ష్మణ్ రోజు మాదిరిగానే ఎద్దును మేతకు గ్రామ శివారు తీసుకెళ్లారు విద్యుత్ స్తంభం పక్కకు వెళ్లడంతో ఎర్త్ వైర్ కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఎద్దు మృతి చెందినట్లుగా బాధ్యత రైతు కన్నీరు మున్నీరయ్యాడు. విద్యుత్ శాఖ, పశు సంరక్షణ శాఖ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు భూక్యా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కాడెద్దు సుమారు 65 వేల విలువ ఉంటుందని స్థానిక రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ రవీందర్, లైన్మెన్ వాంకుడోత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలో ఇందిరమ్మ ఇళ్ల పండుగ సంబరాలు



**తొవ్వ, ప్రతినిధి చెన్నారావుపేట, జూన్ 27:**
సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి ఆవుల రాములు. ఇందిరమ్మ ఇళ్లతో పేదోడి సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండలం లోని కోనాపురం గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోసి భూమి పూజ చేశారు ఈకార్యక్రమంలో కోనాపురం మాజీ ఉపసర్పంచ్ నరసింహా రాములు ఉప్పునూతల లింగమూర్తి చారి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### మాదిగలు సామాజికంగా,

# ఆర్థికంగా ఎదగాలి

**ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జీ కోళ్ల శివ మాదిగ**



**తొవ్వ, గార్ల జూన్ 27**
తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగజాతి ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని, ఇకపై సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి ముందకు నడవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కోళ్ల శివ మాదిగ తెలిపారు. గార్ల మండల కేంద్రము అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు దూడ పంగు శ్రీనివాసరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కోళ్ల శివ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయామని,దండోరా ఉద్యమాన్ని ప్రారభించి ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటాన్ని నడిపించి నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయించిన ఘనత ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారికే దక్కుతుందని అన్నారు,నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 9% రిజర్వేషన్లు మాదిగలకు దక్కాయని అన్నారు,కావున మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు 9% రిజర్వేషన్లు అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి సమాజంలోని అన్ని కులాల వారు తమ మద్దతును తెలిపి అండగా ఉన్నారని ఉన్నారు,కావున ఎమ్మార్పియస్ ఉద్యమానికి శ్రేయోభిలషులుగా ఉన్న వారి పట్ల కృతజ్ఞతగా ఉంటామని అన్నారు .అందులో భాగంగా జూలై 7 న ఎమ్మార్పియస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు.జూలై 7 న అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పియస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కో ఎం ఏస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కొత్తపల్లి వెంకన్న, పుల్లూరు వెంకటేశ్వర్లు, పిడమర్తి రమేష్, తిప్పారపు హనుమంతరావు, దేశపాక మురళీకృష్ణ, పాపారావు, రాము, పృధ్వి, కృష్ణ, ఇమ్మడి వెంకన్న, భాసి పంగు రాజు, రామకృష్ణ మహిళా సంఘం నాయకురాలు గంగ, శారద, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దర్మారెడ్డిపల్లి కాలువ పునర్నిర్మాణ పనులలో

# ఇండ్లను ఇంటి స్థలాలను తొలగించవద్దు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 27**

కొమ్మాయి గూడెం గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వ పునర నిర్మాణ పనుల్లో భాగంగా పేదలు నిర్మించుకున్న ఇండ్లు, ఇంటి స్థలాలను కూల్చకుండా ప్రత్యామ్నాయం చూపాలని శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ఇరిగేషన్ అధికారులను డిమాండ్ చేశారు.ఇటీవల అధికారులు మార్కింగ్ పెట్టడంతో జిల్లా కలెక్టర్ కు బాధితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో వినతి అందించగా భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జగన్నాధ రావు,డిఇ కృష్ణారెడ్డి, ఏఇ బాలరాం ఇతర ఇరిగేషన్ అధికారులు పరిశీలనకు రాగ గ్రామస్తులు, బాధితులు అధికారులతో వాగ్వాదం చేశారు.ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత 18 సంవత్సరాల క్రితం భూసేకరణ చేసి కాల్వ నిర్మించి ఇప్పుడు ఎలాంటి నోటీసులు లేకుండా అప్పులు చేసి కొనుక్కొని, తరతరాలుగా ఉంటున్న ఇండ్లను తొలగిస్తామంటే ఊరుకునేది లేదని అన్నారు. వెంటనే అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి కాల్వ పనులకు ప్రత్యామ్నాయంగా ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, అంతటి నరసింహ, కల్లూరి జంగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం,ఆకిటి శ్రీను, జాల నరేష్, దగ్గుల నరేష్, బాణాల నవీన్ రెడ్డి, తిరుపాల పాండు, జాల చంద్రయ్య, దావనూరు యాదయ్య, తీర్పాల వెంకన్న,అవనగంటి శేఖరు, మోటే నరేష్,సాపిడి నరసింహ, తండ లింగయ్య ,బాత్క బుగ్గ స్వామి, బాత్క మహేష్,బాత్క బిక్షం,,రేపాక రమేష్,బోయపల్లి శంకర్,, జాల లక్ష్మమ్మ, జాల నిర్మలమ్మ, బోయపల్లి వసంత, బోయపల్లి యాదమ్మ, తిరుపాల లక్ష్మమ్మ, వీరమల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# లంచం నిర్మూలన కోసం యువత ఉద్యమించాలి

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 27**

లంచం, అవినీతి లేని సమాజం కోసం యువత పాటుపడాలని, అవినీతి అధికారులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానాగొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో లంచం అడగకు-లంచం ఇవ్వకు గోడ పత్రికను మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుందని గ్రామీణ పేదలను ఆసరాగా చేసుకొని డబ్బులు ఇస్తేనే పనులు చేస్తామని అధికారుల వ్యవహారాన్ని యువత తీవ్రంగా కండించి ఉద్యమించాలని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల చేత పనులు చేయించుకోవాలని లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల మాజీ అధ్యక్షుడు మునికుంట్ల లెనిన్, నాయకులు వేముల



సైదులు, మేడి ముకుంద,పల్లె లింగ స్వామి,అకిటి శ్రీను, జెల్లల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు సర్వేపల్లిని ఆదర్శముగా తీసుకోవాలి

## పదవి విరమణ అనేది కేవలం వయస్సు కు మాత్రమే - ఘనంగా సంక బద్రినారాయణ పదవి విరమణ వేడుకలు



**తొవ్వ . ప్రతినిధి ,జూన్ 27:**

ఉపాధ్యాయులు మాజీ రాష్ట్రపతి విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణ ల ఉన్నతంగా ఎదగాలని వారిని చూసి విద్యార్థులు సమాజ ప్రేరణ విద్యా కుసుమాలుగా ఎదుగుతారని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోతు రామచంద్రఅ నాయక్ అన్నారు. శుక్రవారం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ పదవి విరమణ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో కలిసి డిప్యూటీ స్పీకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక బద్రీ నారాయణ లాంటి ఉపాధ్యాయుడు చాలఅరుదుగా ఉంటారని ప్రజలకు ఉపాధ్యాయ సంఘాలకు విద్యార్థులకు తలలో నాలుక ల ఉన్నారని ఆయన ఎప్పుడు . నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిండుమనసుతో కోరుకుంటూ ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఉపాద్యాయ సమస్యల పరిష్కారం కోసం సమాజంలోని సమస్యలను సరిదిద్దడం కోసం ఇదే ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారుఅ ఉపాధ్యాయులకు ప్రజాపాలనలో మంచి గౌరవం లభిస్తుందని. రాజకీయాల కతీతంగా ఉపాధ్యాయులు విద్యాలయాలను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తే విద్యార్థుల మానసిక పరిస్థితి మారుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ నేతలకు సిగ్గు శరం ఉంటే ప్రజా సంక్షేమంపై శ్రద్ధ పెట్టాలి

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

**కెసిఆర్ కేటీఆర్ లపై మాట్లాడడం తప్ప ప్రజలకు కాంగ్రెస్ చేసింది శూన్యం**

**పార్టీలో దోచుకున్న వారే పార్టీని వీడారు - చెరువుల మరమ్మత్తు చేపట్టలేని దద్దమ్మలు రాజీనామా చేయాలి**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 26**

రాష్ట్రంలో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు సిగ్గు శరం ఉంటే హామీ అమలు కోసం పనిచేయాలని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై బారాస సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను ఇచ్చిందని వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. త్రాగునీరుసాగునీరుసంక్షేమపథకాలు సమయానుకూలంగా అందించిన ఘనత టీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ప్రభుత్వం బారాస ప్రభుత్వం ఉన్నారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు కలిపితే కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఖాయ మన్నారు. ప్రస్తుత పాలకుల మాటలు విని పోలీసులు కేసులు నమోదు చేయడం లాంటివి చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. రావిరాల రాజుల కొత్తపల్లి చెరువులను మరమ్మతు చేయలేని నాయకులు మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యకర్తలు నాయకులు అధైర్య పడకుండా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, రైతుబంధు కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆకుల జగ్గయ్య, బిక్కు నాయక్, మండల సర్పంచ్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు భీముడు, అనిల్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు ఆదిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నకుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు చిర్రయా కాంతం గౌడ్, వినోద్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# పేదోడి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం





**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్,27:**

బుధరావుపేట గ్రామంలో షైక్. బి పాషా, పెద్ద యాకూబ్, నాజియా షరీఫ్ మరియు ఇమాంబీ హస్సేన్ మియా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు అనంతరం బుధరావు పేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్. లాల్ సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుంది మన అభిమాన నాయకులు ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు బుధరావు పేట గ్రామంలోఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, మాజీ వార్డ్ సభ్యులు షేక్ చాంద్ పాషా ,సీనియర్ నాయకులు శుక్రుమియా,జాన్ షరీఫ్, యూత్ నాయకులు పాషా, జీలని,మరియు బుధరావు పేట గ్రామ కార్యదర్శి దోమల రజిత ,కారోబర్ సురేష్, సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు ఎన్ ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

# నిర్వహించిన విజిలెన్స్ అధికారులు

## -పీడి మధూసూధన్ రాజు




**బయ్యారం,తోవ్వ,జూన్ 27.**

మండలంలో 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు ఉపాధి హామీ పనులలో సోషల్ ఆడిట్ ను విజిలెన్స్ అధికారులు ఈ నెల 12 నుండి 27 వరకు నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కార్యక్రమానికి ఎంపిడిఓ విజయలక్ష్మి అద్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా పీడి మధుసూదనా రాజు,ఈజీఎస్ విజిలెన్స్ అధికారి ఆదాం,మన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు.సోషల్ ఆడిట్లో సిబ్బంది మండలంలో ఈజిఎస్ 01, పనుల వ్యయం 4,74,67,605 రూపాయలు,పిఆర్ 01 పనులకు,1.66,53,108 రూపాయలతో పనులు గావించారు.దీనిలో ఇరుసాలపురం,22.608 బయ్యారం 18,022, 27పంచాయతీలో కలిపి 1,15,061 రూపాయలు పనులలో తేడాను సోషల్ ఆడిట్ సిబ్బంది గమనించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో ఎపిఓ నరేష్ ,మండల పంచాయతీ కార్యదర్శులు,, ఈజిఎస్ ఫీల్డు అసిస్టెంట్ లు, ఈసిలు,టిఏలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు పడకుండా చేసిన

# ఏఈఓ పై చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి జిల్లా: వలిగొండ :తోవ్వ ప్రతినిధి :జూన్ 27**

వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన చలిచీమల లక్ష్మమ్మ భర్త రాములు తనకు రైతుబంధు పడకుండా చేసిన ఏఈఓ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొగిలిపాక గ్రామంలో సర్వేనెంబర్ 240 లో వ్యవసాయ భూమి కలదు. ప్రతి సంవత్సరం కూడా సేద్యం చేస్తున్నామని, రైతుబంధు కూడా అమలు అయిందని తెలిపారు. ఈ సంవత్సరం రైతుబంధు పడకుండా చేసిన గ్రామ ఏఈఓ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశామని తెలిపారు.

# జిపి సిబ్బంది హౌస్ అరెస్ట్



**తొవ్వ, నర్సింహులపేట, జూన్. 27**

ఎన్నో ఏండ్లు గా గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది జీ నెం. 51 ని రద్దు చేయాలని శుక్రవారం జరుప తలపెట్టిన కమీషనర్ కార్యాలయం ముట్టడికి ముందస్తుగా శుక్రవారం ఉదయం నర్సింహులపేట మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ సిబ్బంది ని స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో జిపి కారోబా ర్ బేతమల రమేష్, వాటర్ మెన్ జాకెట్ రమేష్, రేఖ నాగయ్య, అటెండర్ గడ్డం మంగమ్మ, బేతమల రామ్మూర్తి ధర్మారపు భారతమ్మ, దూరు లక్ష్మి, ఎర్ర మరియా తదితరులు ఉన్నారు.

# ప్రజా నేత ముత్తయ్య మృతి చాలా బాధాకరం

**సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ. - పాడేమోసి అంత్యక్రియలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.**





**తొవ్వ,నెల్లికుదురు, జూన్ 27**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీ సిపిఎం పార్టీలో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే విధంగా తన కుమారుడు సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వెల్తురు యాకయ్యకు వెన్నంటే ఉంటూ ధైర్యసహసాలు అందించిన మహోన్నత వ్యక్తి వెల్తూరి ముత్తయ్య అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన వెల్తూరి ముత్తయ్య వయస్సు 95 సంవత్సరాలు అనారోగ్యానికి గురై మృతి చెందగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని వెల్తురు ముత్తయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం పాడే మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ తన కుమారుడు వెల్తూరి యాకయ్యను ప్రజాసేవ కోసమే సిపిఎం పార్టీకి అంకితం ఇచ్చానని చెబుతూ ఉండేవారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొజ్జ బిక్షమయ్య, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, సిపిఎం రాష్ట్ర నాయకులు భూపాల్, జగదీష్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు పాపారావు, భొల్లం అశోక్, దుడ్డేల రామ్మూర్తి, నెల్లికుదురు కేసముద్రం మండల కార్య దర్శులు ఇసంపెల్లి సైదులు, గొడిశాల వెంకన్న, నాయకులు బాబు గౌడ్, జయరాజ్, జలంధర్, తోట యాకయ్య, కావటి నరసయ్య, వెంకన్న గ్రామస్థులు తదితరులు పాల్గొన్నాసం దర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గ మొగ్దుంపురం నుండి గూడూరు వరకు 18 చెక్ డ్యాములు 18 బ్రిడ్జీలు హైడ్రాలిక్ సిస్టం తో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు.పాకాల వాగు పైన పాకాల వాగు పైన లిఫ్ట్ ఇరిగేషన్ ని నిర్మాణం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని దొంతి అన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో దొంగ హామీలు ఇచ్చి మాట మార్చిన ఘనత వారిదే.. మాజీ ఎమ్మెల్యే మీటింగ్ లు పెట్టి తుపాకీ రాముడు మాటలు మాట్లాడి ప్రజలను మభ్య పెడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే మాటలు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఎమ్మెల్యే దొంతి అన్నారు..ఈ కార్యక్రమంలో వీరి వెంట నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సి పాల్ శ్రీనివాస్**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 26:** నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఏఎస్ఐ వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్ అని, మత్తు బారి నుంచి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని తెలిపారు. యువత మత్తు సేవించి తమ శరీరాన్ని అనారోగ్యం పాలు చేసుకుంటున్నారన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజపరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుందని, డ్రగ్స్‌కు బానిసైన వారి కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 14446 కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు మహబూబాబాద్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేయడంలో



కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజు, శ్రీనివాస్, బాబు, సతీష్, మహేందర్, నాగేశ్వరావు, సుధాకర్, యాకన్న, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ పోలీస్ సిబ్బంది లింగన్న, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గ అభి వృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**తొవ్వ, ప్రతినిధి నర్సంపేట జూన్,27:**

నర్సంపేట నియోజకవర్గం అభి వృద్ధి చేసిందే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గం లో ప్రధాన రహదారులు నిర్మాణం చేసిన ఘనత యూపీఏ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే దొంతి అన్నారు...ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టి రికార్డు సృష్టించిందని బి ఆర్ ఎస్ నాయకులు ఊక దింపుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని వారు అన్నారు..నేడు చెన్నారావు పేట మండలంలో 18.40 లక్షల రూపాయల తో పాకాల వాగు పైన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి శాంకస్థాపన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గ మొగ్దుంపురం నుండి గూడూరు వరకు 18 చెక్ డ్యాములు 18 బ్రిడ్జీలు హైడ్రాలిక్ సిస్టం తో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు.పాకాల వాగు పైన పాకాల వాగు పైన లిఫ్ట్ ఇరిగేషన్ ని నిర్మాణం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని దొంతి అన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో దొంగ హామీలు ఇచ్చి మాట మార్చిన ఘనత వారిదే.. మాజీ ఎమ్మెల్యే మీటింగ్ లు పెట్టి తుపాకీ రాముడు మాటలు మాట్లాడి ప్రజలను మభ్య పెడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే మాటలు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఎమ్మెల్యే దొంతి అన్నారు. .ఈ కార్యక్రమంలో వీరి వెంట నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ బాధితుల ఉద్యమ కార్యాచరణ సిద్ధం

**-సోమవారం భారీ ర్యాలీ. - మంగళవారం బంద్,..వచ్చే నెల 7 నుంచి నిరాహార దీక్షలు**

**తొవ్వ,కేసముద్రం, జూన్ 27:**

కేసముద్రం మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ బాధితులంతాఉద్యమానికి సిద్ధమయ్యారు. తాజాగా ప్రభుత్వ కళాశాల ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులను 80 ఫీట్లతో చేపట్టడంతో ఒకసారిగా బాధితులంతా ఆకస్మిత సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం కేసముద్రం పూలే సెంటర్లో నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బట్టు శ్రీను, ఎం సిపిఐ (యు) జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న, బిజెపి జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ కేసముద్రంలో 60 ఫీట్ల రోడ్డు సరిపోతుందని కొద్ది రోజులుగా తాము ఆందోళన నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ ఆందోళనలు విజ్ఞప్తులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్ తో 80 ఫీట్ల రోడ్డును నిర్మాణాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని పరిగణ లోకి తీసుకోకుండా బలవంతంగా 80 ఫీట్ల రోడ్డును నిర్మించడం తగదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు,



మున్సిపల్ ఎన్నికల్లో ఈ రోడ్డు వెడల్పు కార్యక్రమం ప్రభావితం చూపుతుందని అన్నారు. 80 ఫీట్ల రోడ్డుతో కేసముద్రంలోని ఉప్పరపల్లి రోడ్డు, మార్కెట్ రోడ్డు, కేసముద్రం విలేజ్ ప్రాంతాల్లో 600 కుటుంబాలు వీధిన పడనున్నాయని తెలిపారు. రోడ్డు వెడల్పులో అనేకమంది తమ దుకాణాలు ఇల్లు కోల్పోతున్నారని తెలిపారు. దీంతో తాము ఉపాధిని కోల్పోవడం కాక నివసించేందుకు తెలియకుండా వీధిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం చేస్తున్నామని తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నామని, మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో దుకాణాలన్నీ బందును పాటిస్తున్నామని, వచ్చే నెల 7 నుంచి రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని తెలిపారు. ఏది ఏమైనా 60 ఫీట్ల రోడ్డును నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పంచారామాలకు జెండా ఊపి బస్సును ప్రారంభించిన నర్సంపేట డిపో మేనేజర్



**తొవ్వ ,ప్రతినిధి, నర్సంపేట, జూన్ 27**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ఆర్టీసీ టూర్ ప్యాకేజి లో భాగంగా నర్సంపేట నుండి పంచారామ క్షేత్రాలకు 36సీట్లు గల సూపర్ లగ్జర్ బస్సును జెండా ఊపి ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పంచారామాల ప్రత్యేక బస్సు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట శైవ క్షేత్రాలు ఒకేరోజు దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో విజయవాడ కనకదుర్గమ్మ ని దర్శించుకుని ఆదివారం మధ్యాహ్నం వరకు తిరిగి నర్సంపేట చేరుకుంటుంది అని చెప్పారు. భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి అందరికి పెన్నులు బహుమతి గా అందించారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సిబ్బంది, గ్యారజ్ సిబ్బంది మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆవుల విజయలక్ష్మిని పరామర్శచిన శంకర్ నాయక్



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 27:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న రైలుమిత్ర పక్ష పత్రిక, మానుకోట న్యూస్ ఛానల్ ఎడిటర్ ఆవుల విజయలక్ష్మి, సీనియర్ జర్నలిస్ట్, మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ ఆవుల యుగంధర్ యాదవ్ దంపతులను మానుకోటలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్..పరామర్శించారు .

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి

**యాదాద్రి జిల్లా: వలిగొండ:**
**తోవ్వ ప్రతినిధి: జూన్ 27**



వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన బుర్ర శ్రీశైలం కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన 60 వేల రూపాయల చెక్కును శుక్రవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, ఉపాధ్యక్షుడు బండారు మహిపాల్ రెడ్డి, దామెర అంజయ్య, బత్తినివెంకటేష్, రెబ్బాస్ నరేష్ క్యాదారి నరేష్, కసిర బోయిన మహేష్, తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేసిన బండి రమేష్



**తొవ్వ, నర్సింహులపేట,జూన్ 27**

విద్యార్థులు కష్టపడి మంచిగా చదువుకుంటే మంచి బహుమతులు అందజేస్తామని బి ఆర్ ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. శుక్రవారం నర్సింహులపేట గ్రామానికి చెందిన తన మిత్రుడు ఎనగండ్ల కృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 35 మంది విద్యార్థులకు రమేష్ తన స్వంత ఖర్చులతో పరీక్ష సామాగ్రిని బహుకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇబ్బందులు ఉంటే తెలపాలని చెప్పగా పదవ తరగతి విద్యార్థులు మాకు మార్కర్ బోర్డు అవసరం ఉందని చెప్పడంతో వెంటనే వారం రోజుల్లో అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి మంచిగా చదువుకుని తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి బాల్య మిత్రులు కొండబత్తిని రవికుమార్, హాస్టల్ సిబ్బంది అనిల్,మహేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుదుత్పత్తి ఉండాలి

**అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష**

**ఫ్లోటింగ్ సోలార్ కోసం సమన్వయ కమిటీని ఏర్పాటుచేయాలని సూచన**



**హైదరాబాద్, జూన్ 27:** రాబోయే ఐదు, పదేళ్ల కాలంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు చేసుకొని ముందుకెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల రాక, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందన్నారు. 2035నాటికి థర్మల్ విద్యుత్తుకు ఉండే డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని 50 ఏళ్ల కిందట కట్టిన రామగుండం, కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్ల స్థానంలో కొత్తవాటిని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్తగూడెం, రామగుండంలో కాలం చెల్లిన ప్లాంట్ల స్థానంలో 800మెగావాట్ల చొప్పున నూతన థర్మల్ ప్లాంట్లను నిర్మించే అవకాశం ఉందన్నారు. థర్మల్ ప్లాంట్లన్నీ జెన్‌కో ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేయాలనే యోచనలో ఉన్నామని, ఈ నేపథ్యంలో నూతన డైరెక్టర్లు అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, ఆయా వర్గాలకు ఆదాయంతో పాటు సోలార్ విద్యుత్ అందించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. నీటిపై తేలియాడే విద్యుత్ ప్లాంట్ల కోసం నీటిపారుదలశాఖ, జెన్‌కోతో సమన్వయం చేసుకోవడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

# బీఆర్ఎస్ వల్లే 'బనకచర్ల' గొడవ

**కమీషన్ల కోసమే గోదావరిపై కాళేశ్వరం నిర్మాణం: మంత్రి ఉత్తమ్**



**పాలకవీడు, జూన్ 27:** బనకచర్ల ప్రాజెక్టు వివాదానికి బీఆర్ఎస్సే కారణమని భారీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు న్యాయం జరిగేదాకా ఆ ప్రాజెక్టుపై పోరాడతామని తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో రూ.350కోట్లతో చేపడుతున్న జాన్‌పహాడ్ జవహర్, బెట్టెతండా ఎత్తిపోతల పథకాల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు బదులుగా గోదావరిపై దేవాదుల, సీతారామ, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే బనకచర్ల వివాదం ఉండేదికాదన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్లు వృథా చేసిందని, అదే డబ్బును గోదావరిపై ఇతర ప్రాజెక్టులకు ఖర్చు చేస్తే రాష్ట్రం సస్యశామలం అయ్యేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల ప్రయోజనాల కోసం కాదని, బీఆర్ఎస్ నేతల కమీషన్ల కోసమని విమర్శించారు. ఆ ప్రాజెక్టు మీద తెచ్చిన అప్పుకు ఏటా వడ్డీల రూపంలో రూ.16వేల కోట్లు కడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులను, తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిని 811 టీఎంసీలు కేటాయిస్తే.. అందులో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అప్పటి నీటి పారుదల మంత్రి హరీశ్ లిఖితపూర్వకంగా కేంద్రానికి తెలియజేశారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో తెలంగాణకు న్యాయం జరిగేదాకా పోరాడతామని అన్నారు.

# ఎమ్మెల్యేల మీద చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వండి

**కొండా మురళికి పీసీసీ క్రమశిక్షణ కమిటీ పిలుపు**

**నేడు గాంధీభవన్‌లో హాజరుకు ఆదేశం**



**వరంగల్/హైదరాబాద్, జూన్ 27:** సొంత పార్టీ ఎమ్మెల్యేలపై విమర్శలు చేసిన మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వివరణ కోరింది. శనివారం గాంధీభవన్‌లో సమావేశం కానున్న ఎంపీ మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణ కమిటీ.. ఉదయం 11 గంటలకు హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా కొండా మురళిని ఆదేశించింది. ఈ నెల 19న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశరెడ్డిలపై కొండా మురళి తీవ్ర పదజాలంతో విమర్శలు చేయడం తెలిసిందే. దీనిపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఈ నెల 23న ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తోపాటు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. కాగా, వీరి ఫిర్యాదుపై శుక్రవారం పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌తో మల్లు రవి చర్చించినట్లు తెలిసింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేల మధ్య విభేదాలు పార్టీకి మంచిదికాదనే అభిప్రాయానికి వారు వచ్చినట్లు సమాచారం. ఈ మేరకు తొలుత మ్మురళి నుంచి సంజాయిషీ తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. మరోవైపు కొండా సురేఖ అనుచరులు కూడా ఎమ్మెల్యేల తీరుపై టీపీసీసీ అధ్యక్షుడికి ఫిర్యాదు చేసినట్లు, సురేఖ మంత్రి పదవి పోతుందంటూ ఎమ్మెల్యేలు దుష్ప్రచారం చేశారని చెప్పినట్లు సమాచారం.

# మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?

**- 11లోగా సమాధానం ఇవ్వండి - ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు**



**హైదరాబాద్, జూన్ 27 :** మున్సిపల్ ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల నిర్వహణపై వచ్చేనెల 11 నాటికి వివరణ ఇవ్వాలని సూచించింది. నిర్మల్ మున్సిపాల్టీకి ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాల్ చేస్తూ ఎస్‌పీ రాజేందర్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆలస్యానికి కారణం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ప్రభుత్వం వివరణ తెలుసుకుని చెప్పడానికి సమయం కావాలని కోరడంతో విచారణను జూలై 11కు వాయిదా వేసింది.

# లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

## కోల్‌కతాలో దారుణం

- కాలేజీలోని సెక్యూరిటీ గార్డ్ గదిలోనే కిరాతకం
- ఓ విద్యార్థి ఘాతుకం.. మరో ఇద్దరి సహకారం
- వారిలో ఒకడు పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు
- బాధితురాలి తలపై హాకీ స్టిక్‌తో కొట్టి దారుణం
- ముగ్గురు నిందితుల అరెస్టు
- పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం



**కోల్‌కతా, జూన్ 27 :** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దారుణం జరిగింది. లా (న్యాయశాస్త్రం) మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని (24) తన కాలేజీలోనే సామూహిక అత్యాచారానికి గురయ్యారు. అదే కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు, మరో పూర్వ విద్యార్థి కలిసి ఆమెపై అఘాయిత్యానికి తెగబడ్డారు. బాధితురాలిని కళాశాల సెక్యూరిటీ గార్డు గదిలోకి ఈడ్చుకెళ్లి వివస్త్రను చేసి.. నిందితుల్లో ఓ యువకుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో మిగిలిన ఇద్దరు అతనికి సహకరించారు. ఈ క్రమంలో ఆమె ఊపిరి ఆడటం లేదంటే ఇన్‌హేలర్ ఇచ్చిన నిందితులు.. ఆమె తలపై హాకీ స్టిక్‌తో కొట్టారు. తమ మాట వినకున్నా, జరిగింది ఎవరికైనా చెప్పినా తల్లిదండ్రులను చంపేస్తామని ఆమెను బెదిరించి రాక్షసంగా ప్రవర్తించారు. నిందితుల్లో ఒకరైన పూర్వ విద్యార్థి చేసిన పెళ్లి ప్రతిపాదనను బాధితురాలు నిరాకరించడంతోనే వారు ఈ కిరాతకానికి పాల్పడినట్టు తెలిసింది. కోల్‌కతాలోని కస్బా ప్రాంతంలోని సౌత్ కలకత్తా లా కళాశాలలో బుధవారం రాత్రి ఈ దారుణం జరిగింది. బాధితురాలు గురువారం చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు..మనోజిత్ మిశ్రా(31), జైబ్ అహ్మద్(19), ప్రమిత్ ముఖర్జీ(20) అనే ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల్లో మనోజిత్ మిశ్రా.. సౌత్ కలకత్తా కళాశాల పూర్వ విద్యార్థి. ప్రస్తుతం అదే కళాశాల ఉద్యోగైన మనోజిత్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేతగా కొనసాగుతున్నాడు. జైబ్ అహ్మద్, ప్రమిత్ లా చదువుతున్నారు. బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం.. కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం జరిగిన టీఎంసీ విద్యార్థి సంఘం సమావేశం అనంతరం ఏడున్నర గంటలప్పుడు మనోజిత్, జైబ్, ప్రమిత్ ఆమెను అడ్డుకున్నారు. జైబ్‌తో కలిపి ఆమెను ఓ గదిలో పెట్టి గడియ వేశారు. మనోజిత్, ప్రమిత్ బయట ఉండగా.. జైబ్ ఆమెను అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. జైబ్‌ను ప్రతిఘటించిన బాధితురాలు తనను వదిలేయమని, తాను మరొకరితో ప్రేమలో ఉన్నానని వేడుకుంది. ఓ దశలో కన్నీళ్లు పెట్టుకుంటూ జైబ్ కాళ్లు పట్టుకుని బ్రతిమలాడింది. ఈ క్రమంలో తీవ్ర భయాందోళనకు గురైన బాధితురాలు ఊపిరి తీసుకునేందుకు ఇబ్బంది పడుతుండగా.. మనోజిత్, ప్రమిత్‌ను జైబ్ గదిలోకి పిలిచాడు. తనకు ఇన్‌హెల్లర్ కావాలని బాధితురాలు ప్రాధేయపడగా మనోజిత్ తెచ్చి ఇచ్చాడు. దీంతో కాస్త తేరుకున్న బాధితురాలు.. వారి నుంచి తప్పించుకునేందుకు బయటకు పరుగెత్తింది. అయితే, కళాశాల ప్రధాన గేటు వద్ద ఆమెను అడ్డుకున్న నిందితులు.. సెక్యూరిటీ గార్డు గదిలోకి ఈడ్చుకెళ్లారు. సెక్యూరిటీ గార్డును బయటకు పంపేశారు. ఆమెను వివస్త్రను చేసిన జైబ్... మనోజిత్, ప్రమిత్ చూస్తుండగానే అత్యాచారం చేశాడు. సెక్యూరిటీ గార్డు నిస్సహాయంగా గది బయట ఉండిపోయాడు. ఈ క్రమంలో నిందితులు బాధితురాలి తలపై హాకీ స్టిక్‌తో కొట్టారు. ఎవరికైనా చెబితే నీ తల్లిదండ్రులు, బాయ్ ఫ్రెండ్‌ను చంపేస్తామని బెదిరించారు. రాత్రి 10బీ50 గంటలప్పుడు ఆమెను విడిచిపెట్టారు.

**సుమోటోగా స్వీకరించిన ఎన్‌సీడబ్ల్యూ**

లా విద్యార్థినిపై అత్యాచార ఘటనపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన ఎన్‌సీడబ్ల్యూ మూడు రోజుల్లోగా తమకు నివేదిక ఇవ్వాలని కోల్‌కతా పోలీసులను శుక్రవారం ఆదేశించింది. మరోపక్క, నిందితుల్లో ఒకరైన మనోజిత్.. టీఎంసీ విద్యార్థి విభాగం నేత కావడంతో రాష్ట్రంలో రాజకీయ దుమారం రేగింది. అధికార టీఎంసీపై బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఇక, అత్యాచార ఘటనను టీఎంసీ కూడా ఖండించింది.

# ఏడాదిన్నర కాలంలో లక్ష కోట్లు ఖర్చుపెట్టాం

**- సంక్షేమంలో రాజీ లేదు: మంత్రులు**

**- హుస్నాబాద్‌కు పొన్నం, తుమ్మల, కోమటిరెడ్డి, దామోదర.. - నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పరిశీలన**



**సిద్దిపేట, జూన్ 27:** గత ప్రభుత్వ విధ్వంసాలతో ఏడాదిన్నరగా ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా.. సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా పని చేస్తున్నామని మంత్రులు అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని వారు పునరుద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నర్మెటలో 300 కోట్లతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని ఆగస్టులో సీఎం చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని ప్రకటించారు. మరో మంత్రి దామోదర మాట్లాడుతూ 'సీసాలు, పైసల కోసం ఓట్లు అమ్ముకోవద్దని, మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని' తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ కోసం సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీనే త్యాగం చేశారని, అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కనీసం వార్డుమెంబర్ కూడా లేదని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తనను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఆనాడు నక్సలైట్లకు ఆ తర్వాత కమ్యూనిస్టులకు కేంద్రంగా ఉన్న జిల్లా ఇప్పుడు కాంగ్రెసకు కేరాఫ్ అడ్రసగా మారిందని అన్నారు. మంత్రి పొన్నంతో ఇతర మంత్రులు జరిపిన సరదా సంభాషణతో సభలో నవ్వులు విరబూశాయి. తన నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని పొన్నం మిగతా మంత్రులను పదేపదే చేతులెత్తి దండం పెడుతూ అడిగారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎంగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి హెలికాప్టర్‌నే పేల్చివేస్తానని పొన్నం ప్రభాకర్ వార్నింగ్ ఇచ్చాడని గుర్తు చేశారు. 'నువ్వేదడిగితే అది ఇవ్వడానికి అందరం సిద్ధంగానే ఉన్నామని, నిధుల కోసం అడగడం కాదు.. ఆర్డర్ వేయాలని' నవ్వుతూ చెప్పారు. మంత్రుల పర్యటనలో భాగంగా మాతా, శిశు ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట కలెక్టర్ హైమవతి మంత్రాలు చదివి ఆకట్టుకున్నారు. ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని కలెక్టర్‌కు సూచించగా, ఆమె మంత్రాలు చదువుతూ రిబ్బన్ కట్ చేశారు. దీంతో మంత్రాలు బాగా చదివారంటూ మంత్రులు కలెక్టర్‌కు కితాబునిచ్చారు.

**దక్షిణ భారత రైతులంటే కేంద్రానికి చిన్నచూపు: తుమ్మల**

దక్షిణ భారత రైతులంటే కేంద్ర ప్రభుత్వానికి మొదటి నుంచి చిన్న చూపేనని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కేంద్రం రూ.లక్ష కోట్లు పెట్టి ఆయిల్‌పామ్ దిగుమతి చేసుకునే బదులు తెలంగాణ రైతులకు సహకరిస్తే ఆ లక్ష కోట్ల మారక ద్రవ్యాన్ని నిలుపుకోవచ్చని చెప్పారు. ఆయిల్‌పామ్ పంటకు కనీసం రూ.25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నిర్మిస్తున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను మంత్రులతో కలిసి పరిశీలించారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ.. ఉత్తర భారతదేశంలో ఆయిల్‌పామ్ సాగు లేదని, తెలంగాణలోనే ఎక్కువ ఉత్పత్తవుతుందని చెప్పారు. ఆయిల్‌పామ్‌పై దిగుమతి సుంకాన్ని తొలుత 27 శాతం పెంచిన కేంద్రం ఆ తర్వాత దానిని 10 శాతానికి తగ్గించడం వల్ల రైతులు బాధపడుతున్నారని తెలిపారు. కేంద్రం పునరాలోచించి ఈ విషయంలో రైతులకు లాభం జరిగేలా చూడాలన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 వేల భృతి ఏది?

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఊసే లేదేం? - ఏడాదిన్నరలో 142 మంది ఆత్మహత్య - ఇవన్నీ ప్రభుత్వ హత్యలే :హరీశ్**



**హైదరాబాద్, జూన్ 27:** ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తకుండా వారిని మోసం చేశారని ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శుక్రవారం పటాన్‌చెరువు ఆటోడ్రైవర్ల సంఘం ప్రతినిధులు హరీశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, ఇవి ముమ్మాటికీ రేవంత్ ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో డ్రైవర్లకు భద్రత కల్పించాలని, చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల సాయం అందించాలని హరీశ్ డిమాండ్ చేశారు.

**ప్రాజెక్టుల భవిత వ్యం ప్రశ్నార్థకం**

ఉన్న ప్రాజెక్టులను సరిగా నిర్వహించక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన లేక తెలంగాణ సాగునీటి రంగాన్ని ప్రభుత్వం సంక్షోభంలో నెడుతున్నదని హరీశ్ విమర్శించారు. ఏడాదిన్నరగా కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఒక చెరువు తవ్వింది లేదు, కొత్తగా ఒక్క ఎకరానికి కూడా నీరిచ్చింది లేదని విమర్శించారు.

**అందాల పోటీల్లో ప్లేట్ భోజనం లక్ష: కేటీఆర్**

కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు కానీ అందాల పోటీల పేరుతో విందుల్లో ప్లేటు భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు పెట్టిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. 'అన్నపురాశులు ఒకచోట.. ఆకలి మంటలు ఒకచోట.. హంస తూలికలు ఒకచోట.. అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజి నారాయణరావు చెప్పిన మాటలను తన ట్వీట్‌లో ప్రస్తావించారు. వేములవాడలో నిర్వహించిన కాంగ్రెస్ సభకు అధికారులు ఆలయ ఆదాయంతో ప్లేట్ భోజనానికి 36 వేలు, ఒక్కో పట్టు పంచకు 10 వేల రూపాయలు ఖర్చు చేశారని దుయ్యబట్టారు. అంతర్జాతీయ స్థాయిలో సమీకృత పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్లు పిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాల్లో భోజనం పెట్టకుండా విద్యార్థులను గోస పెడుతోందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ భావి తెలంగాణ భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతోందని విమర్శించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146







28-06-2025 శనివారం WWW.THOVVA NEWS .COM




## తెలంగాణ మంత్రి సీతక్క మావోయిస్టుల హెచ్చరిక

### 339 గ్రామాలను ఖాళీ చేయించాలని చూస్తున్న ఎందుకు స్పందించడంలేదు

### జగన్ పేరిట విడుదలైన లేఖ అస్త్రం

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 27:**
తెలంగాణ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు మావోయిస్టుల హెచ్చరిక లేఖ వైరల్ అవుతోంది. ఆదివాసీలపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నా, ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినా మంత్రి సీతక్క మౌనంగా ఉండడంపై మావోయిస్టులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు ఆ లేఖలో కనిపిస్తోంది. శుక్రవారం మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల చేశారు. లేఖలో ములుగు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులను పోలీసులు, అటవీ శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నా మావోయిస్టు పార్టీ.. ఈ అంశంపై మంత్రి సీతక్క ఎందుకు మాట్లాడటం లేదని విమర్శించినట్లుగా ఉంది. కొమురం భీమ్ జిల్లాలోని 339 గ్రామాలను కాళి చేయించాలని చూస్తున్నారని, ఈ చర్యలు జంతు పులుల కోసమా.. మానవ పులుల కోసమా అని లేఖలో ప్రశ్నించారు. మోదీ, అమిత్ షా మానస పుత్రులైన అంబానీ, అదానీ, కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలను ఆగం చేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పెసా, 1/70 చట్టాలను మంత్రి సీతక్క మరచిపోయారా...? రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా..ఉండి ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని మావోయిస్టులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. . ఈ 49 జీవో కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయని మావోయిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై వారు నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు..




## నా పై మావోయిస్టులు లేఖ విడుదల చేయడం భాదఃకరం రాష్ట్ర మంత్రి సీతక్క

తొవ్వ ములుగు ,జూన్ 28:
నాపై మావోయిస్టుల పేరుతో వచ్చిన లేఖ బాధఃకరం. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో తొలిసారి ఆదివాసి బిడ్డకc మంత్రి పదవి దక్కితే కొందరు జీరిఃంచుకోలేకపోతునాశీరc . నా పర్సనాలిటీc దెబ్బతీసే ప్రయతాశీలు చేస్తునాశీరు. అది మావోయిస్టుల లేఖా..? లేక నేనంటే గిట్టc వాళ్ల కcట్ర పూరితంగా సృష్టించిన లేఖా..? అనేది తేలాల్సి -ంది. ఆ లేఖను ముందుపెట్టి కొందరు నాపై రాజకీయ కక్షను వెళ్లగకcుతునాశీరు. ననుశీ ఓడించాలc నాడు వంద కోట్ల వరకc పెట్టారు. నాకc మంత్రి పదవి వచ్చినప్పటినుండి ఎప్పుడు దించాలి అc చూస్తునాశీరు. %+ూ% 48ను రద్దు చేయాలc తీర్మానం చేశాం. ప్రతిపక్షంలో పోరాటం.. అధికారంలో సమసcల పరిష్కారమే నా బాధcత. నేను ఒక మహిళను అc కూడా చూడకcండా బాధఃకరంగా ప్రచారాలు చేస్తునాశీరు. అట్టడుగు వర్గాల కోసమే నా పోరాటం..( రెండవ పేజీలో )

మొదటి పేజీ తరువాయి

## నా పై మావోయిస్టులు లేఖ విడుదల చేయుడం భాదఃకరం రాష్ట్ర మంత్రి సీతక్క

ఆరాటం. గత ప్రభుత్వంలో చెట్లకు కట్టేసి కొట్టారు. ఆదివాసి (బిడ్డను టార్గెట్ చేసి విమర్శలు చేస్తునారు. ౘనశీటిదఃకా అధికారంలో –నశీది మీరే కదః.. ఆదివాసీలకు ఎందుకు భయామి ఇవ్వలేదు." అం మంత్రి సీతక్క



## నిరవధిక సమ్మె ప్రకటించిన తెలంగాణ జూనియర్ డాక్టర్లు

తౌవ్వ : 27 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి

ఈనెల 30 నుండి నిరవధిక సమ్మె ప్రకటించిన తెలంగాణ జూనియర్ డాక్టర్లు.జనవరి నెల నుండి తమకు ఇవ్వాల్సిన స్టైపెండ్ చెల్లించాలని.. నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసిన తెలంగాణ జూనియర్ డాక్టర్ అసోసియేషన్ ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఈనెల 30 నుండి నిరవధిక సమ్మె చేస్తామని, అత్యవసర సేవలు మినహాయించి అన్ని సేవలను బహిష్కరిస్తామని హెచ్చరించిన .నిరవధిక సమ్మె ప్రకటించిన తెలంగాణ జూనియర్ డాక్టర్లు

# ప్రతి పేద అర్హుడికే ప్రభుత్వ పథకం

### 33 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ ...

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ,కలెక్టర్ రిజ్వాన్ బాషా ...

తౌవ్వ ,ప్రతినిధి ,జూన్ 28:

ప్రతి పేద అర్హుడికే ప్రభుత్వ పథకం అందుతుందని ప్రజా పాలనలో పేదవాడి సంక్షేమమే ప్రధాన ఎజెండా అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు.శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషతో కలిసి 33 మంది లబ్ధిదారులకు మొత్తం 33,03,828/- విలువైన కళ్యాణలక్ష్మి %-% షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) కింద వైద్య చికిత్స, అత్యవసర అవసరాల నిమిత్తం 49 మంది లబ్ధిదారులకు మొత్తం 17,50,000/- విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా పని చేస్తున్నాం. ముఖ్యంగా కడుపునొప్పి దగ్గర నుంచి కళ్లపుట్టుక దాకా ప్రజల బాధ్యత తీసుకుంటున్న ప్రజా ప్రభుత్వం






ఉనికిలో ఉంది. ఈ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు . అలాగే, ప్రభుత్వ సహాయం కేవలం ఓ చెక్కు రూపంలో కాకుండా, ఆ కుటుంబాల భవిష్యత్తును సురక్షితంగా మలిచే మార్గంగా మారాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షైక్ గారు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడికి పథకాలు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది. పేదవారి బాధలపై ప్రభుత్వానికి మక్కువ ఉంది. ప్రతి ఒక్కరికి లబ్ధి చేరేలా నిష్కల్మషంగా సేవలు అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం..ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షాతిరేకాలతో ప్రభుత్వం, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.



# కన్న తల్లిని ఇంట్లో నుంచి గెంటేసిన కొడుకులు

## ఇల్లును సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



**తొవ్వ ,27 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి:**
నవమాసాలు మోసి కని పెంచిన తల్లి బాధ్యతలు బరువైన కొడుకులు తల్లిని ఇంట్లోనుంచి గెంటి వేసి మానవతా విలువలకు అర్థం లేకుండా చేస్తున్నారు అలాంటి ఘటన మలక్‌పేట - మూసారాంబాగ్ లో జరుగుతుంది వివరాల్లోకి వెళితే శకుంతలాబాయి(90)కి ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు.ఆలనాపాలనా చూసుకోవాల్సిన వయసులో కనికరం లేకుండా శకుంతలాబాయిని ఇంట్లో నుండి గెంటేసిన కుమారులు.దీంతో చిన్న కూతురు వద్ద ఉంటూ.. తన బాగోగులు చూడని కుమారులకు ఇల్లు ఇవ్వనని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి హైదరాబాద్ జిల్లా ఆర్డీవోను 2024 ఫిబ్రవరిలో ఆశ్రయించిన శకుంతలాబాయి.ఆర్డీవో పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడంతో, ఇంటిని తల్లికి అప్పగిస్తామని అంగీకరించిన ఇద్దరు కుమారులు.కానీ నెలలు గడుస్తున్నా ఇంటిని ఖాళీ చేయకపోవడంతో, ఫైనల్ నోటీసు జారీ చేసి ఇంటిని సీజ్ చేసిన రెవెన్యూ సిబ్బంది.

# న్యూస్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య



**తొవ్వ : 27 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**
ప్రముఖ తెలుగు టీవీ యాంకర్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్ లో జరిగింది. ఓ ప్రముఖ న్యూస్ ఛానెల్ లో టీవీ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ శుక్రవారం సాయంత్రం తన ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డారు. జవహర్ నగర్ లోని తన ఇంట్లో స్వేచ్ఛ సూసైడ్ చేసుకున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆమె బాడీని గాంధీ ఆస్పత్రికి తరలించారు..ఆమె తల్లి శ్రీదేవితో కలిసి రామ్ నగర్‌లోనివాసం ఉంటున్న యాంకర్ స్వేచ్ఛ.స్వేచ్ఛకు ఇదివరకే వివాహం అయ్యి సుమారు 13 ఏళ్ళ కూతురు ఉండగా.. కొన్ని కారణాల వల్ల మొదటి భర్తతో విడాకులు తీసుకుంది.టీ న్యూస్ మాజీ ఉద్యోగి పూర్ణ చందర్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తున్న స్వేచ్ఛ.. గత కొంతకాలంగా పూర్ణ చందర్‌తో విభేదాలు ఉన్నట్లు స్నేహితుల నుండి అందుతున్న ప్రాథమిక సమాచారం.స్వేచ్ఛ మృతికి గల కారణాలు దర్యాప్తు చేస్తున్న పోలీసులు



### బీసీ డిగ్రీ గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్

**తొవ్వ ,రంగారెడ్డి, చేవెళ్ల,జూన్ 27**
మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పురుషుల మరియు మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ కొరకు ఈ నెల జూన్ 30 వరకు ప్రవేశం కొరకు స్పాట్ కౌన్సిలింగ్, నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి కె.గీతాంజలి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోబిఏ (అనిమేషన్ %ఽ% వి,ఎఫ్,ఎక్స్)గ్రూపులో ఖాళీలు ఉన్నాయని ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అన్ని ఒరిజినల్, ధ్రువపత్రాలతో చేవెళ్ల, మోడల్ కాలనీ లోని ఎంజేపీ, డిగ్రీ కళాశాలలో ఈనెల 30వ తేదీ లోపు హాజరు కాగలరు. అని విద్యార్థుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు.వివరాలకు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె.గీతాంజలి తెలిపారు. 9676200683,6300824461

## సీ.ఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి

## ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



**తొవ్వ : 27 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**
సీ.ఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అన్నారు . అనారోగ్యం తో బాధపడుతున్న చిన్నారి తండ్రి సంతోష్ గారికి 1,70,000 రూపాయల ఎల్.ఓ.సీ.ని శుక్రవారం ఆందజెసి వివరాలు పత్రికలకు తెలుపుతూ కొత్తపేట డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కు చెందిన చిన్నారి శ్రేయాన్స్ (రెండు సంవత్సరాలు) వెన్నుముక నందు కొవ్వు పెరిగిన నేపథ్యంలో నిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,70,000(ఒక లక్ష డెబ్బై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నాయకులు గండికోట శ్రీనాథ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్ పెంపు కోసం జాగృతి లాబీయింగ్'...

## కేంద్ర మంత్రి ని కలిసిన ఎమ్మెల్సీ కవిత



తౌవ్వ ,డెస్క్ ,జులై 28:
తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తెలంగాణ అసెంబ్లీ నుంచి రాష్ట్రపతి ఆమోదానికి పంపించిన బిల్లులను త్వరగా ఆమోదించేలా చొరువ తీసుకోవాలని కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలేకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ వచ్చిన కేంద్రమంత్రి అథవాలే ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి చేస్తున్న బీసీ ఉద్యమం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చించారు. అదే సమయంలో బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించడానికి చొరువ తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు కవిత.ఏళ్లతరబడి సమాజ నిర్మాణంలో నాగరికత వికాసంలో బహుజనుల పాత్ర అత్యంత కీలకమైనదని, అదే సమయంలో స్థానిక సంస్థల్లో ఆ వర్గాల ప్రాతినిధ్యం వారి జనాభా ప్రాతిపదికన లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. సమాన అవకాశాల కోసం ఓబీసీలు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో సుదీర్ఘకాలంగా ఉద్యమిస్తున్నారని, అందులో తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ న్యాయమైనదని తెలంగాణ జాగృతి బలంగా విశ్వసిస్తోందన్నారు, రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని కేంద్రమంత్రికి వివరించారు కవిత.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ, శాసన మండలిలో రెండు వేర్వురు బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదానికి పంపించిందని గుర్తు చేశారు. బీసి రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపించి చాలా కాలం గడుస్తున్నప్పటికీ ఇంకా ఆమోదముద్ర పడని విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన కవిత, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపడానికి చొరువ తీసుకోవాలని కేంద్రమంత్రి రాందాస్ అథవాలేను కోరారు.ఇప్పటికే జూన్ 17వ తేదిన రైల్ రోకోకు పిలుపునిచ్చిన కవిత, తాజాగా కేంద్రమంత్రి చొరవతో ఢిల్లీలో సైతం బీసీ బిల్లుపై చర్చకు తెరలేపనుంది.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**తౌవ్వ , మహబూబాబాద్, జూన్.27**
ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రవి రాథోడ్,శుక్రవారం మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి( ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం) ఎస్టీ బాలుర హాస్టల్ ని, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రవి రాథోడ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలని, వంటగదిని, పరిశీలించారు, పిల్లలందరూ వర్షాకాలంలో జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంబాలపల్లి పరిధిలోని జమాండ్లపల్లి ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ ( సబ్ సెంటర్)ని ఆకస్మికంగా సందర్శించి, మాట్లాడుతూ వైద్యసేవల నాణ్యత, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, రికార్డు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్యసేవలను, అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు సమయానికి మెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య కేంద్రం తన బాధ్యతగా పనిచేయాలి. రోగనిర్ధారణ, వైద్యం, మరియు మాతా శిశు సంరక్షణ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాలలో శుభ్రత, ఔషధాలు సరైన రీతిలో ఉండాలన్న దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, ఎం ఎల్ హెచ్ పి హెచ్ పి చందన , ఆరోగ్య కార్యకర్త కళావతి, ఆశా కార్యకర్తలు, ఎస్టి హాస్టల్ వార్డెన్ సతీష్, యాకుబ్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



తొవ్వ ,ప్రతినిధి , జూన్ 28: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు ముందుగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో....బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామరాపు సామేలు, రామరాపు రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, జు వారి చిత్రపటాలకు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు ..బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ల్యాదేళ్ల ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స తీసుకోని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ప్రశాంత్ ను ఇంటి కి వెళ్లి ఆరోగ్యం పై వాకాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ...

**తొవ్వ ,ప్రతినిధి , జూన్ 28:**

తెలుగు రాష్ట్రాల్లో శనివారం నుంచి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్‌తోపాటు దాదాపు అన్ని జిల్లాల్లో ఐదు రోజుల పాటు జోరు వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాతావరణ పరిస్థితులు మారుతున్నట్టు అధికారులు చెప్పారు. భారత వాతావరణ శాఖ అంచనా ప్రకారం శనివారం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని



చాలా ప్రాంతాల్లో వర్షాలు పడనున్నాయి. పలు చోట్ల ఉరుమురు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెబుతోంది. ఐదు రోజుల పాటు వానలు పడతాయని పేర్కొంది. వర్షాలతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. %×వీణ% ప్రకారం కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని చాలా ప్రాంతాల్లో గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. జూన్ 28 నుంచి జులై 1 వరకు వాతావరణం చల్లబడుతుందని పేర్కొన్నారు. బలమైన ఉపరితల గాలులు ఆంధ్రప్రదేశ్ రాయలసీమను ప్రభావితం చేస్తాయి. అదనంగా, ఆగ్నేయ అరేబియా సముద్రం నుంచి ఒడిశా వరకు విస్తరించి ఉన్న ద్రోణి, సగటు సముద్ర మట్టానికి 4.5, 5.8 కి.మీ ఎత్తున విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్. యానాం మీదుగా దిగువ ఉష్ణమండల నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. ఇవి తేమ గాలుల ప్రవాహాన్ని పెంచుతాయని వాతావరణ శాఖ పేర్కొంది.వీటి ప్రభావంతో హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షాలు పడబోతున్నాయి. వీటి ప్రభావం తెలంగాణలో తక్కువగా ఉంటుందని ఏపీపై ఎక్కువగా అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, పార్వతీపురం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో చెదురుమదురు వర్షాలు పడుతున్నాయి

## నేడు వెలిశాలలో గాజర్ల రవి సంస్మరణ సభ..

### - భారీగా అభిమానులు తరలివచ్చే అవకాశం..

### - తగిన ఏర్పాట్లు చేస్తున్న కుటుంబసభ్యులు, అభిమానులు..

**తొవ్వ , జయశంకర్ భూపాలపల్లి జూన్ 27:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఈ నెల 28న శనివారం గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ నెల 18న తెల్లవారుజామున జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యులు, ఏవోబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ తోపాటు మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా కుటుంబ సభ్యులు రంపచోడవరం నుండి మృతదేహాన్ని స్వగ్రామమైన వెలిశాలకు తీసుకువచ్చి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. అయితే అంత్యక్రియలకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గడ్, ఒడిశా రాష్ట్రాల నుండి కూడా అభిమానులు, సానుభూతిపరులు ఊహించని విధంగా భారీగా తరలివచ్చారు. గాజర్ల రవికి కన్నీళ్లతో ఘనంగా కడసారి వీడ్కోలు పలికారు. ఆరోజు నుండి ఇంకా నిత్యం వివిధ పట్టణాల నుండి అభిమానులు, సానుభూతిపరులు, రాజకీయ పార్టీల నాయకులు ఎప్పటికప్పుడు వెలిశాల గ్రామానికి వచ్చి మృతుడు గాజర్ల రవి సోదరులైన గాజర్ల సమ్మయ్య, మాజీ మావోయిస్టు నేత, టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ లను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేసి వెళు తున్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు మూడు వేల నుండి నాలుగు వేల వరకు అభిమానులు 28న నిర్వహించే దశదినకర్మ, సంస్మరణ సభకు భారీగా తరలివచ్చే అవకాశాలు ఉన్నాయని . సంస్మరణ సభకు వచ్చే అభిమానులకు, సానుభూతిపరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను కుటుంబ సభ్యులు అందుబాటులో ఉన్న అభిమానులు అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న పరిస్థితుల్లోనే తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాలైన పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు అడవి బాట పట్టి సుమారు 33 సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితం గడిపి చివరికి ఎన్ కౌంటర్లో మృతి చెందడం జరిగింది. స్వలాభం కోసం ఎలాంటివి ఆశించకుండా, కేవలం ప్రజల కోసమే తన జీవితాన్ని అంకితం చేయడం పట్ల ఆయనకు వివిధ రాష్ట్రాల్లో సానుభూతి పరులు, అభిమానులు పెరిగిపోయారు. అంచలంచెలుగా మావోయిస్టు పార్టీలోనే ఎదిగి కేంద్ర కమిటీ సభ్యుని హొదాలో నేలకొరగడం పట్ల ఆయా రాష్ట్రాల పేద ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే ఆయన సంస్కరణ సభకు తరలివచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారు. సంస్మరణ సభకు ఎంతమంది తరలివచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కుటుంబ సభ్యులు కూడా ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. గతంలో మావోయిస్టు పార్టీ నేతలు ఎవరు మృతి చెందిన ఈ ప్రాంతంలో దశదినకర్మ రోజున సంస్మరణ దినం నిర్వహిస్తూ, విప్లవ గేయాలు ఆలపిస్తూ, పలు నినాదాలు చేసేవారు. పౌరహక్కుల నేతలు, బంధుమిత్రుల కమిటీ సభ్యులు హాజరై మావో అమరుడి స్తూపాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించేవారు. ప్రస్తుతం వెలిశాలలో స్తూపం ఏర్పాటు చేసే అవకాశాలు కనిపించడం లేదు. సంస్మరణ సభను మాత్రం విజయవంతం చేయాలనే పనిలో అభిమానులు, సానుభూతిపరులు నిమగ్నమయ్యారు.